
# వెలుగు నీడల సయ్యాటలు.....!

## వి.ఎస్.ఆర్.మౌళి



దీప్తి కనిపించకపోతే సుందర్‌కి క్షణం కూడా తోచదు. దీప్తికి భర్తంటే ప్రేమే. ఆమెకి శుచి, శుభ్రత, మడి అంటే ప్రాణం. దైవ భక్తి మిక్కుటం. సుందర్ నాస్తికుడు కాదుకాని భార్య గుళ్లు, దేవుళ్లు, పూజలు అంటూ చేసే హడావుడి అంతగా నచ్చవు. ముఖ్యంగా ఉపవాసం పేరిట కడుపు మాడ్చుకోవటం అతనికి నచ్చదు.

సంపదలున్నా సంతానలేమి వారి మనసుల్లో ఎక్కడో కలుక్కుమంటోంది. సుందర్ భార్యా విధేయుడు కాదు. కాని భార్య లేనిదే ఏ పని చేసుకోలేడు. దీప్తి భర్త మనసెరిగి అతని అవసరాలు తీరుస్తూ భర్త హృదయంలో తిష్ట వేసింది. దీప్తికి ఏమాత్రం కష్టం కలిగినా సుందర్ భరించలేడు. దీప్తి ఎంతటి కష్టాన్నయినా, నష్టాన్నయినా తేలిగ్గా తీసి పడేస్తుంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఆమె అతని బతుక్కి చుక్కానియై నడిపిస్తుంది. అందుకే అతడు భార్య నుద్దేశించి "ఆమె కేవలం నా జీవిత భాగస్వామి కాదు. షి ఈజ్ మై ఫ్రెండ్, ఫిలాసఫర్ అండ్ గైడ్" అంటాడు. సుందర్ అక్కా చెల్లెళ్లు, ముఖ్యంగా పెద్ద చెల్లెలు రాధిక, చిన్న చెల్లెలు వనజలు దీప్తిని ఎప్పుడూ సూటిపోటి మాటలతో నొప్పిస్తూ వుంటారు. అయినా దీప్తికి వారంటే అభిమానం, గౌరవం. ఆమె అతి తెలివిగా ఇంటి వ్యవహారాలు చూస్తూ సంసారాన్ని చక్కగా నడుపుతుంది. సుందర్, దీప్తిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. అందుకే ఆమె ఎంత మంచిగా వున్నా, ఆడబడుచులకు అడుగులకు మడుగులొత్తినా వాళ్ళు ఈమెను సాధిస్తూంటారు. అలాగని భర్త వారిని ఏమన్నా అంటే ఊరుకోదు. ఈ మధ్య రాధిక ప్రతి దానికి దీప్తిని ఏదో పొటుకు మాటలతో బాధించడం ఎక్కువయింది.

సుందర్ ఆంధ్ర రాజధాని నగరంలో ఉద్యోగంలో చేరిన ఓ సంవత్సరానికి తల్లి మహాలక్ష్మమ్మకి జబ్బు చేసింది. ఆమెకు సుందరరంటే చాలా ప్రేమ. తల్లి ఆరోగ్యం గురించి తండ్రి రాసిన ఉత్తరం మనస్సుని కలచివేస్తోంది. అతని హృదయం బాధగా మూలిగింది. కళ్ళ నుండి నీరు ముత్యాల్లా జారి పడుతోంది. ఒక్కసారి గతం గుర్తొచ్చింది.

తనప్పుడు స్కూల్ ఫైనల్ చదువుతున్నాడు. ఆ రోజు పరీక్షా ఫలితాలు వచ్చాయి. సుందర్ నెంబరు పేపర్లో లేదు. నాన్నేమంటారో భయం వేసి యింటికి వెళ్లకుండా అక్కడా యిక్కడ తిరగ సాగాడు. ఆ రాత్రి ఓ ఫ్రెండ్ యింట్లో ఉండిపోయాడు. మహాలక్ష్మమ్మగారు తిండి తిప్పలు మానేసి కొడుకు కోసం కంటికి మింటికి ఏకధారగా ఏడుస్తోంది. పక్కింటివారబ్బాయిని సుందర్ ఫ్రెండ్ యింటికి పంపారు. ఆ మర్నాడు ఫ్రెండు సుందర్‌కి ధైర్యం చెప్పి యింటికి తీసుకొని వచ్చారు. మహాలక్ష్మమ్మ పడక గది కిటికీలో నుండి కొడుకుని చూసి కిటికీ చువ్వల మధ్యని బుర్రుంచి బావురుమంది. తల్లి ఏడుపుకి సుందర్ కదిలిపోయి తనూ ఏడుపు లంకించుకున్నాడు.

"ఔరా సుందర్ ఎక్కడికి వెళ్లిపోయావు? ఈ అమ్మ నీ కోసం బెంగ పడుతుందని తెలీదా? నిన్ననగా వెళ్లావు. రాత్రి ఎక్కడున్నావు?" అంది. సుందర్ బిక్కు బిక్కుమంటు దిక్కులు చూస్తున్నాడు. ఏ పక్కనుండి వచ్చారో సూర్యనారాయణగారు మెల్లగా వచ్చారు. మహాలక్ష్మికి భర్త మీద కోపమొచ్చింది.

"వెధవ పరీక్ష పోతే పోయింది. కుర్ర వాణ్ణి అని భయపడి మీరేం చేస్తారో అని నన్ను చూడ్డానికి రాకుండా ఎటో వెళ్లిపోయాడు" అంది.

సూర్యనారాయణగారు కొడుకుని చూస్తూ "నిన్నటి నుంచి మీ అమ్మ పచ్చి మంచి నీళ్ల కూడా తాగలేదు. పద నిన్నేమనన్లే" అన్నారు.

అలాటి సంఘటనలెన్నో. ముఖ్యంగా తన

పుట్టిన రోజున అమ్మ పెరుగు గారెలు చేసి, కొత్త బట్టలు కుట్టించి సినిమాకి డబ్బులిచ్చేది. దసరా మర్నాడే తన పుట్టిన రోజు. తనకేది కావలసినా ఏడ్చి, అమ్మను బాధ పెట్టో సాధించేవాడు.

సుందర్ వర్తమానంలోకి వచ్చాడు. అమ్మకి కేన్సరట. హైదరాబాద్ తీసుకొని వస్తున్నట్లు రాశారు నాన్న.

"అమ్మకి కేన్సరా?" ఆ ప్రేమ మూర్తికి కేన్సరా? భగవంతుడా! మా అమ్మకి ఆ జబ్బు నుండి విముక్తి కలిగించు. అమ్మ వంద సంవత్సరాలు హాయిగా బ్రతకాలి" ఎన్నో దేవుళ్లకు మొక్కాడు.

మహలక్ష్మిగారికి అన్ని టెస్టులు జరిగాయి. ఏవేవో ద్రవాలు మింగించారు. అమ్మ అవి మింగ లేక నానా బాధ పడింది. అసలు అమ్మకి హాస్పిటల్ వాసన, వాతావరణం ఏమాత్రం పడవు ఎక్కడ ఏం తినదు, తాగదు. అటువంటిదీ నరకం భరించ లేకపోయింది. అమ్మతో నాన్న, అన్నయ్య వదిన వచ్చారు. అమ్మ గురించి నాన్న ఢిల్లీలో పెద్ద పొజిషన్‌లో ఉన్న తన అన్న కొడుకు డాక్టర్. విశ్వనాథ్‌కి రాశారు. మహలక్ష్మిని వెంటనే ఢిల్లీ తీసుకొని రమ్మని రాశారు విశ్వనాథ్.

సికింద్రాబాద్ స్టేషన్లో ఏ.పి. ఎక్స్‌ప్రెస్ ప్లాట్ ఫారం మీద బయల్దేరడానికి సిద్ధంగా వుంది. సుందర్ ప్లాట్ ఫారం మీద నిలబడి కంపార్టుమెంట్ కిటికీలో నుండి తల్లి చెయ్యి పట్టుకొని మాట్లాడుతున్నాడు. మహలక్ష్మి కన్నీరు కారుస్తూ "సుందీ! నేను వెళ్లిపోతున్నాను. మళ్లీ మిమ్మల్నందరిని చూస్తానా? అంది. సుందర్‌కి ఏదో అపశకునంలా తోచి భయంగా "అమ్మా" అని ఏడవసాగాడు. అంతలో తెప్పిరిల్లి "నువ్వు త్వరలో పూర్తి ఆరోగ్యంతో వస్తావమ్మా." అన్నాడు ట్రెయిన్ కదిలింది. క్రమంగా దూరమవుతున్న తల్లి శాశ్వతంగా దూరమవుతుందనుకోలేదు.

* * * *

ఢిల్లీలో ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో మహలక్ష్మి గారికి ఆపరేషన్ జరిగిన కొన్ని రోజులకి సొంత వూరు తీసుకొని వచ్చేశారు. సుందర్‌కి తండ్రి ఎప్పటికప్పుడు తల్లి క్షేమ సమాచారాలతో ఉత్తరం రాసేవారు. అయితే ఆ రోజు వచ్చిన ఉత్తరం ఆందోళన కలిగించింది. అమ్మకి సడన్‌గా తిరగబెట్టింది.

ట్రెయిన్ దిగి టాక్సీలో ఆదరా బాదరాగా ఇంటి దగ్గర దిగాడు. గుండె విపరీతంగా కొట్టుకుంటుండగా గేటు వద్దకు చేరుకున్నాడు. బుచ్చిబాబుని చూసేసరికి జరిగింది. అర్థమైంది, బుచ్చిబాబు సుందర్‌కి అన్న. గుండుతో కనిపించాడు. అతని నవనాడులు కృంగిపోయాయి. పరుగున సావిట్లోకి వెళ్లి నేలమీద దొర్లుతూ "అమ్మా" అంటూ రోదించసాగాడు. అతడ్ని ఓదార్చడం ఎవ్వరి వశం కాలేదు.

దీప్తి భార్యగా వచ్చిన తరువాత సుందరం తల్లి పోయిన బాధను నెమ్మదిగా మరచిపోసాగాడు. చెట్టంత మనిషి తల్లి కోసం ఏడుస్తూంటే అచ్చెరువందింది.


సూర్యనారాయణ గారు పనిమీద హైదరాబాద్ వచ్చారు. సుందర్ యింటికి వెళ్లి దీప్తితో ప్రేమగా మాట్లాడారు. ఆమెను చూసి ఎంతో ముచ్చట పడ్డారు. తెల్లవారు ఝామున లేచి స్నానం చేసి స్వచ్ఛంగా, చక్కగా వెంకటేశ్వర సుప్రభాతం, విష్ణు సహస్రనామం వగైరా చదువుతున్న ఆమెను చూసి ముగ్ధులయ్యారు. ఏం మర్యాద? ఎంత ఆప్యాయత! చిన్న కోడలు వంట అద్భుతంగా చేసింది. తృప్తిగా భోం చేశారు సూర్యనారాయణగారు రెండ్రోజులుండి వెళ్లిపోయారాయన.

తండ్రి ఊరికి వెళ్లిన పది రోజులకి ఆయన బాత్ రూంలో కాలు జారి పడి తుంటె ఎముక విరిగి మంచం ఎక్కినట్లు ఉత్తరం వ్రాశాడు బుచ్చిబాబు. అయితే తమ్ముడు ఎక్కడ వచ్చేస్తాడోనని తండ్రికి బాగుందని గాభరా లేదని, రానక్కర్లేదని వ్రాశాడు. అయినా సుందర్ మనస్సు వుండబట్టలేదు. దీప్తితో కలిసి తన వూరు వచ్చి దీప్తిని వాళ్లమ్మగారింట దిగ బెట్టి తండ్రిని చూడ్డానికి వచ్చాడు. దీప్తికి మామగారిని చూడాలని వుంది. కాని బావగారికి, తోటి కోడలుకి తనంటే పడదు. సూర్యనారాయణగారు చిన్న కొడుకుని చూసి మౌనంగా కన్నీరు కార్చారు. ఏదో చెప్పాలని ఆరాటం, అంతలో వదిన రాజేశ్వరి వచ్చి "రండి, సుందర్ నాన్నగారు రెస్ట్ తీసుకుంటారు. మనం అవతల కూర్చుందాం" అని లాక్కుపోయింది. సుందర్‌కి పరిస్థితి అర్థం కాసాగింది. కాస్సేపుండి వచ్చేశాడు. మర్నాడు తండ్రిని చూడ్డానికి సుందర్ వెళ్లాడు. భోజనాల హాలులో డైనింగ్ టేబిలు దగ్గర కూర్చున్నారు తండ్రి, అన్నగారు. తండ్రి మీద ధ్వజమెత్తాడు. "వాడెందుకు ధంచనుగా రోజూ వస్తున్నాడు వాడితో ఏం మాట్లాడుతున్నావు" యిలా సాగాయా మాటలు. సుందర్ నిశ్చేష్టుడయ్యాడు. గిర్రున వెనుతిరిగి యిల్లు చేరుకుని భార్యతో చెప్పి పసి పిల్లాడిలా ఏడ్చాడు.

"నేను ఆ తండ్రికి పుట్టలేదా? మా నాన్నతో మాట్లాడ కూడదా?" అంటు వెక్కసాగాడు.

దీప్తి "ఊరుకోండి" అంది. సుందర్ కాస్తంత తేరుకుని "దీపూ! ఆ యింట్లో ఏదో గూడుపుఠాణీ జరుగుతోంది. నాన్న ముఖంలో ఏదో భయం, బాధ చూశాను" అన్నాడు.

సెలవయిపోగానే సుందర్ భార్యతో హైదరాబాద్ వచ్చేశాడు. రోజులు గడుస్తున్నాయి. ఆ రోజు మధ్యాహ్నం నారాయణగూడ తాజ్‌మహల్ హోటల్లో సుందర్ మేనత్త అల్లుడు జగన్‌మోహన్ కలిశాడు. అతను "మీ నాన్నగారిని ఇరకాటంలో పెట్టి మీ అన్న వీలునామా రాయించుకున్నాడని తెలిసింది. కాస్త జాగ్రత్త పడండి" అన్నారు. తన అన్న ఇంత నీచ బుద్ధులున్న వాడా తండ్రితో తను మాట్లాడకుండా బెదిరించి కట్టడి చేసిందిందుకా! తల్లి తరువాత తల్లి వదిన కూడా ఎంత వంచన



చేసింది! ఈ విషయం అక్క చెల్లెళ్లందరికీ తెల్సు, అయినా చెప్పకుండా నాటకమాడారు.

ఆ వార్త విన్నప్పటినుండి సుందర్ ఎక్కడా నిలువ లేకపోయాడు. భార్యతో వూరికి ప్రయాణమయ్యాడు. విజయవాడ ప్లాట్‌ఫారం మీద చిన్నక్క భర్త కృష్ణ మూర్తి కలిసి అది యిది మాట్లాడుతూ "బావగారూ! గాభరా పడకండి. మీ నాన్నగారు పోయారు." అన్నాడు అది ప్లార్‌ఫారం అన్న విషయం మరచి పొల్లిపొల్లి ఏడ్చాడు. కృష్ణ మూర్తి సుందరని ఓదార్చి తనతో పాటు రైలెక్కించాడు.

అన్నగారి కుతంత్రం మరోసారి వెక్కిరించింది. సుందర్ వెళ్లేసరికి తండ్రి దహన సంస్కారాలు అయిపోయాయి. కన్న తల్లిని కడసారి చూడలేని నిర్భాగ్యుడిని, కన్న తండ్రిని కూడా చూడలేని దౌర్భాగ్యపు జన్మయిందే అని తల బాదుకొని ఏడ్చాడు.

* * * *

ఆ వీలునామా చూసి సుందర్ సర్వ్రద్రష్టుడిలా ఉండిపోయాడు. అన్నగారి మోసం స్పష్టమైంది. అది బోగస్ వీలునామా అని గ్రహించి, తన వాటా కోసం కోర్టు నాశ్రయించాడు. అతను, భార్య దీప్తి అయిదేళ్లు పోరాడారు. సుందర్ హైదరాబాద్ నుండి సెలవు పెట్టి రావటం, లేనప్పుడు దీప్తి వాయిదాకి హాజరు కావటం వీరి దావా చూస్తున్న జడ్జీ బహుదొడ్డ మనిషి. ఆయనకి బుచ్చిబాబు చేసిన మోసం అర్థమైంది. బుచ్చిబాబు మాటలు, ప్రవర్తన గమనించారు. ఆయన బుచ్చిబాబుని మందలించారు. చివరికి సుందర్ వాటా సుందర్‌కి దక్కింది.


నిజానికి సుందర్‌కి అన్యాయమే జరిగింది. నగదు, బంగారం, వెండి సర్వం బుచ్చిబాబు, రాజేశ్వరి కాజేశారు. స్వతహాగా బుచ్చిబాబు 'షార్ట్ టెంపర్ మెంట్' వున్నవాడు. తమ్ముడితో మాట్లాడడు. ఈ ఆస్థి, తగాదా కారణంగా బుచ్చిబాబు కొడుకు భాస్కర్ బాబాయిని దూరం చేసుకున్నాడు. చిన్నతనం నుంచి భాస్కర్‌ని ఎత్తుకొని ఆడించాడు. సుందరానికి, దీప్తికి పెళ్లయిన కొత్తల్లో భాస్కర్ హైదరాబాద్‌లో చదువుకుంటూ హాస్టలులో వుండేవాడు. సెలవు దొరికినపుడల్లా బాబాయి, పిన్ని అని వీరితో గడిపి తండ్రి దుర్బోధలకు తలూపి బాబాయి, పిన్నిలను శత్రువులుగ చూడసాగాడు.

హఠాత్తుగా దీప్తికి వాంతులు, విరోచనాలు పట్టుకున్నాయి. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. డాక్టర్ వచ్చి చూశాడు. ఇంజక్షన్ యిచ్చాడు. అప్పుడు సుందర్ డెప్యుటేషన్ మీద సొంత వూరిలోనే పనిచేస్తున్నాడు. అతని మనస్సంతా వికలమైంది. చిక్కి శల్యమై మంచానికి అతుక్కు పోయిన భార్యను చూసి ఏడిచాడు. దీప్తి లేని బతుకును ఊహించలేకపోయాడు.

దీప్తి మామయ్య కొడుకు మధుసూదన్ వీరింటి వెనక భాగంలో వుంటున్నాడు. అతనికి చిన్నప్పటి నుండి దీప్తిని 'పిన్నీ' అని పిలవడం అలవాటు. అతను దీప్తిని లూనా వెనక కూర్చోబెట్టుకొని పడిపోకుండా పట్టుకొని దగ్గర్లో వున్న డాక్టర్ దగ్గరకు తీసుకొని వెళ్లాడు. సుందర్ పక్కనే నడుస్తున్నాడు. హాస్పిటల్ గుమ్మంలో దీప్తిని రెండు చేతుల్లో ఎత్తుకొని దించి ఒక్కసారి చూసి మధు గాభరాగా "మామయ్యా, పిన్ని చచ్చిపోయింది" అన్నాడు. సుందర్ గుండె ఆగిపోయినంత పనయింది. అంతలో మధు మళ్లీ చూసి "సారీ మామయ్యా మెల్లగా లోనికి సాయం పట్టండ"ని తీసుకెళ్లారు. డాక్టర్ చూసి ఆ రాత్రల్లా సెలయిన్ ఎక్కిస్తూనే వున్నారు. మార్నాడు సాయంత్రానికి దీప్తి కోలుకుంది, ఎటో వెళ్లిపోయిన ప్రాణం తిరిగి ఆమెలో చేరుకుంది.

* * * *

డెప్యుటేషన్ అయిపోయి సుందర్ తిరిగి హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఒక ఏడాది మామూలుగ గడిచింది. వున్న పళంగా సుందర్‌కి చాలా సీరియస్ చేసింది. కిడ్నీకి సంబంధించిన జబ్బుకి ఆపరేషన్ చేశారు. భర్త హాస్పిటల్‌లో వున్నన్నాళ్లు దీప్తి నిద్రాహారాలు మాని సేవలు చేసింది. బంధువుల కంటే స్నేహితులే అండగ నిలిచారు. భర్త పరిస్థితికి దీప్తి ఒంటిగ రోదించింది.



## వీడెక్కడి మొగుడండీ!

సెట్‌లో ఎక్కడ వేణు కనిపించినా 'వీడెక్కడి మొగుడండీ బాబూ' అంటున్నారు నటీనటులు చనువుగా.

వేణు తమాషాగా అంత మాటనకండీ.... నేనంతటి వాడ్ని కాను' అంటున్నాడు. ప్రస్తుతం ప్రేక్షకుల్లో వేణు పట్ల ఓ స్పెషల్ ఇమేజ్ వుంది డైలాగుల్లో గాని, డైలాగులు చెప్పే ట్రెండ్‌లోగాని ఇప్పటి జనరేషన్‌కి అవసరమయిన స్పీడ్ వేణులో వుంది. అందుకే ట్రేడ్‌లో 'వీడెక్కడి మొగుడండీ' చిత్రానికి విపరీతమయిన డిమాండ్ వుంది.

## 'అరవై'లో అమితాబ్

అమితాబ్ మంచి లౌక్యుడు. ఇంకా అతగాడిలో కసి, కృషి మచ్చుకైనా తగ్గలేదు. అరవై ఏటలోకి అడుగుపెట్టాను. నా బాధంతా అందమయిన హీరోయిన్లను మిస్సవుతున్నాననే. అలాగని వాలు కుర్చీలో కూర్చొని ఏ రామాయణమో.... భారతమో చదవలేను కదా.... నా కారు నేను డ్రైవ్ చేసుకుంటాను. నాకు కేటాయించిన 'ఫైట్స్' (ఎంత కష్టమయినా) నేను చేయగలను. నా కాళ్ళ మీద నేను నిలబడాలనుకోవడం తప్పా? అంటున్నాడు బిగ్ 'బి' (ఎవరన్నారు?)



సుందర్ అన్న, వదిన, పిల్లలుగాని, అక్క చెల్లెళ్లుగాని హాస్పిటల్‌లో వున్న సుందర్‌ని చూడ్డానికి రాలేదు. ఆపరేషన్‌కి రక్తం కావలసివస్తే ఎవ్వరూ ముందుకు రాలేదు. సుందర్‌ని హాస్పిటల్‌లో చేర్పించిన క్షణం నుండి ఎంతో సహాయం చేసిన శ్రీని ఫ్రెండు ఒకాయన రక్తం యిచ్చారు. రక్త సంబంధీకులకి సుందర్ ఆస్థి కావాలి. అసలు ఆపరేషన్ అయ్యాక సుందర్ చచ్చిపోవాలని, చచ్చిపోతాడని అనుకున్నారు బుచ్చిబాబు వర్గం.

రక్తం పంచుకొని పుట్టి, యింటికి పెద్దయిన బుచ్చిబాబు తమ్ముని ఆస్థి కాజేయడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే వున్నాడు. అసలు అతడు తండ్రికి ఏదో మందు పెట్టి చంపాడని సుందర్ చెవిని పడింది. అందుకే తండ్రితో సుందర్‌ని మాట్లాడొద్దని, రావద్దని అనడమే కాకుండా తండ్రికి సీరియస్ అయిన విషయంగాని, తండ్రిపోయిన సంగతిగాని తెలియజేయలేదు. పైగా మూడో కంటికి తెలియకుండా దహన సంస్కారాలు జరిపించాడు.

సుందర్ రిటైరై సొంత ఊర్లో సొంత యింట్లో సెటిలయిపోయాడు. పిల్లలు లేరు. దీప్తి, తను అందరితో కలిసిపోయి కాలం వెళ్లబుచ్చుతున్నారు. సుందర్ అన్నగారిల్లు పక్కనే కాని మాటలుగాని, రాకపోకలుగాని లేవు. ఒక్కొక్క రోజు గడిచేకొద్దీ సుందర్‌లో ఏదో బాధ తీవ్రంకాసాగింది. ఈ మమతలు, మనుష్యులంటే భయం వేస్తోంది. ఏదీ, ఎవరూ శాశ్వతం కాదు. ఉన్నంత కాలం కలిసి మెలిసి హాయిగా బతకాలని సుందర్, దీప్తిల ఆశ.

సుందర్ మానసికంగా దిగజారసాగాడు. ఆరోగ్యం క్షీణిస్తోంది. తనలో తనే కుమిలి పోతూంటాడు. భర్త బాధని చూసి దీప్తి అనేకసార్లు "ఏమండీ మనం యిద్దరం. మీరిలా వుంటే ఎలా? వాళ్లకి లేని బాధ. అభిమానం మీకెందుకు?" అంది. సుందర్‌కి మనస్సు విరిగిపోయింది. ఇక ఆ యింట్లో వుండలేక దాన్ని అమ్మేసి వేరే యిల్లు కొనుక్కొని ప్రశాంతంగా వున్నారు.

ఏ మనిషిలోనయినా ఎప్పటికయినా మార్పు రావాలి. లేకపోతే ఆ వ్యక్తి మనిషే కాడు. అదిగో దానికి ఉదాహరణ బుచ్చిబాబు. అతని బుర్ర నిండి దిక్కుమాలిన ఆలోచనలే రాజ్యం చేస్తూంటాయి. ఉత్కృష్టమైన మనిషి జన్మను సార్థకం చేసుకోవాలి. బుచ్చిబాబులో స్వార్థం వెర్రి తలలు వేసింది. చివరికి తమ్ముడి యింటి వెనుక స్థలం కూడా అన్యాయంగా కబ్జా చేసిన ప్రబుద్ధుడు. "ధన వ్యామోహం వలన మూఢత్వానికి గురయిన వానికి ఏదీ లోక చింతన వుండదు. ఈ దృశ్య జగత్తే నిత్యమని, నిజమని, మరో లోకం లేదని భావించే అహంకారి అనుక్షణం యమ ధర్మరాజు వశవర్తి అవుతుంటాడని" ఉపనిషత్తులు ఘోషిస్తున్నాయి.

క్రోధం సకల అనర్థాలకు మూలం క్రోధానికి దాసుడయిన వ్యక్తి యుక్తాయుక్త విచక్షణ కోల్పోతాడు. అహంకారం, అజ్ఞానం క్రోధానికి మూల కారణాలు. దుర్మార్గుడిలోని క్రోధం జీవితాంతం పోదని అంటారు. ఆ కోవకు చెందిన బుచ్చిబాబు వాటి వాళ్లు లోక కంటకులతో సమానం, అంతా నాదే, నేను శాశ్వతం అని ఎగసి పడిన బుచ్చిబాబు ట్రెయిన్‌లో పై బెర్త్ మీద గుండె పట్టుకొని అస్థిరంగా అటు యిటు కదులుతున్నాడు. కింద బెర్త్ మీద రాజేశ్వరి ఏదో స్టేషన్‌లో ట్రెయినాగితే బంధువు లెవరో స్టేషన్‌కి వస్తారని గబుక్కునలేచి భర్తను తట్టి లేపింది. బుచ్చిబాబు కదల్లేదు. అంతలో రాజేశ్వరి కిటికీలో నుండి ఎవరికో చెయ్యి చాపుతూ పిలిచింది "రండి" అంటు వారిని లోనికి ఆహ్వానించి భర్తను గట్టిగ తట్టి లేపింది. బుచ్చిబాబు లేవలేదు. కంపార్ట్‌మెంటంతా గోల.

బుచ్చిబాబు శవాన్ని యింటికి తెచ్చారు. ఈ వార్త విన్న సుందర్ బాధపడ్డాడు. కాని ఆ యింటికి ఎలా వెళ్లాడు? దీప్తి ఊరుకోలేదు. "వెళ్లండి. వాళ్ళు గడ్డి తింటే మన ఆలోచనేమయింది? చూశారా. ఇదేనండీ జీవితం. ఎవరి పగ, అసూయ వారినే కాల్చేస్తాయి." అంది సుందర్ మౌనంగా కన్నీరు కారుస్తూ ఆ యింటి వైపు నెమ్మదిగా సాగాడు.

## కలల కాశ్మీర(ం)

యువతరాన్ని మత్తెక్కించి, పిచ్చెక్కించే 'కాశ్మీరా' కలల ప్రపంచంలో విహరించడం తనకిష్టమంటుంది. నిజానికి 'కలలే' మనిషికి దేవుడిచ్చిన వరాలంటుంది. కలలు అనుభూతి పరంగా మనసుని ప్రశాంతంగా వుంచుతాయి అంటుంది కాశ్మీరా.

అయితే 'కలలు' నిద్రపోతేగాని రావుగా! నిద్రపోవాలంటే 'పని'కి పంగనామం పెట్టాలిగా! కానీ కాశ్మీరా 'పని' విషయంలో సిన్సియర్‌ట. మిగతా విషయాల్లో అనవసరంగా సమయం వృధా చేయకుండా..... ఏమాత్రం తీరిక దొరికినా కలల ప్రపంచంలో తేలిపోతుందట.



## అదో క్రేజ్

'నువ్వే కావాలి' చిత్రం సూపర్ హిట్ అవ్వడంతో తరుణ్, రిచాలమీద హిట్ కాంబినేషన్‌గా పేరొచ్చేసింది. ఎక్కడ చూసినా వీరిని గురించే మాట్లాడుకుంటున్నారు. 'చిరుజల్లు' చిత్రం మీద ఎక్స్‌పెక్టేషన్స్ కూడా ఎక్కువగా వుంది మరి. ఇద్దరూ కలసి డేన్సు చేయడం మాత్రమే కాదు ప్రొడ్యూసర్లని డాన్సు చేయిస్తున్నారని కూడా ఇండస్ట్రీలో వినికిడి.

